

# నవభూమి హైదరాబాద్

27 జులై,2025 ఆదివారం|పేజీలు:13

www.epaper.navabhoomi.in




## సచివాలయంలో చేనేత జౌళిశాఖ అధికారులతో
# మంత్రి తుమ్మల సమీక్ష

- ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** మహిళాశక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించబోయే చీరల ఉత్పత్తి వేగవంతం చేయాలి - మంత్రి తుమ్మల సచివాలయంలో చేనేత జౌళిశాఖ పథకాల అమలు తీరును జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేపట్టబోయే వేడుక ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భారతీయ సంస్కృతిలో పట్టు, కాటన్, చేనేత వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదు. నేటితరం యువత కూడా చేనేత ఉత్పత్తులను ఆదరించడం విశేషం. చేనేత రంగంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది. సంప్రదాయ చేనేతలైన గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, ఆర్మూర్ పితాంబరీ, మహదేవ్ పూర్ టస్సర్ పట్టుచీరలు, డ్రెస్ మెటీరియల్స్, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్ షీట్లు, ఆలంపూర్ టవల్స్, దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా పేరుగాంచాయి. వీటిని కూడా జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే వస్త్ర ప్రదర్శనలో ఆయా చేనేత సంఘాల ద్వారా ప్రదర్శించాలని మంత్రిగారు సూచించారు. మార్కెట్ డిమాండుకి అనుగుణంగా మార్కెట్లో పోటిపడే విధంగా క్వాలిటీ వస్త్రాలను చేనేత సంఘాలు ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

చేనేత రుణమాఫీ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, వారి ఖాతాలలో రుణమాఫీ నిధులు జమ చేయాలన్నారు. ఇందిరా క్రాంతి మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరలను పరిశీలించి, వాటి ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఇచ్చిన ఇండెట్ల ప్రకారం వస్త్రాల మహిళాశక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు నిరంతరం పని కల్పించడం జరుగుతున్నదని మంత్రి తెలియజేశారు. నేతన్నల సంక్షేమం కోసం తెలంగాణ చేనేత అభయహస్తం పథకంలో భాగంగా నేతన్న పొదుపు, భరోసా, భద్రతా పథకాలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేనేతజౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజారామయ్యర్ మరియు చేనేత జౌళిశాఖ అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ

- మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** చారిత్రాత్మకమైన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఆలోచనలు ఏమైనా, భావజలాలు ఏమైనా స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని, అన్ని హక్కుల్లో భావ ప్రకటన స్వేచ్ఛ చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వార్షికోత్సవాన్ని ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఇవాళ(శనివారం జులై 26) ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. యుద్ధం చేసి సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాల కాలంలో అనేక రకాలుగా అనుభవించాల్సిన స్వేచ్ఛ జీవితాన్ని కోల్పోయామని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క.

అలాగే పీపుల్స్ మార్చ్ సందర్భంగా ప్రజల సమస్యలను విన్నామని, కళ్లారా చూశామని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితులు మారాలని ప్రజా ప్రభుత్వంగా కలిసి ముందుకు వెళ్లాలని అనుకున్నామని, అది ఇప్పుడు తమ ప్రభుత్వంలో సాధించామని నొక్కిచెప్పారు. ఉన్నత విద్యను స్కిల్ బేస్డ్ నాలెడ్జ్ సెంటర్‌గా ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను తయారు చేసే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీనీ ఏర్పాటు చేశామని, అడ్వాన్స్ ట్రైనింగ్ సంస్థల ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి యువతను ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకుల నియామకం చేయబోతున్నామని చెప్పారు. ప్రతి బిడ్డకు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ భాషగా ఉన్న ఇంగ్లీష్ భాషలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క. దేశంలో మొదటిసారిగా, సమగ్రంగా కులగణన చేపట్టామని, దేశానికి ఆదర్శంగా నిలిచామని మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. పేదల బతుకులు మారాలంటే విద్యను నిర్లక్ష్యం చేయొద్దని, బాగా చదివి తెలంగాణ, దేశ అభివృద్ధిలో భాగం అవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు అంశాలపై దృష్టిని కేంద్రీకరించిందని... ఒకటి విద్య, రెండు వైద్యం. రాష్ట్రంలో 104 యంగ్ ఇండియా స్పోర్ట్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. వీటి వల్ల తెలంగాణ ముఖ చిత్రం మారుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే దేశానికి ఒక ఉన్నత ప్రధానమంత్రి అందించిన ఘనత ఈ విశ్వవిద్యాలయనిదని ఉద్ఘాటించారు. పబ్లిక్ యూనివర్సిటీల్లోని అన్ని బకాయిలను చెల్లిస్తున్నామని ప్రకటించారు.

## డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్
# కుంభకోణం బయటపడింది

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సన్నిహితుడుగా నటించి డబుల్ బెడ్ రూమ్ బాధితులను మోసం చేసిన శ్రీ ధర్
- జియో ఉద్యోగిగా పనిచేస్తున్నా ప్రసాద్ సహాయంతో ఫోటోషాప్, సాఫ్ట్వేర్‌తో మోసం:డబుల్ బెడ్ సంబంధించిన ప్రింటర్, నకిలీ లెటర్లు, కారు , రెండు సెల్ ఫోన్లు స్వాధీనం
- నిందితుడు శ్రీధర్, ప్రసాద్ అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పర్చిన పోలీసులు





**కుత్బుల్లాపూర్ - జూలై 26:(నవభూమి ప్రతినిధి)** ఈ నెల23/07/2025 న, శ్రీమతికె. మల్లేశ్వరి. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ పథకం కుంభకోణంపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కె. మల్లేశ్వరి. చాలా నెలలుగా కొనసాగుతున్న ఈ కుంభకోణం, ఈ పథకం కింద ప్రయోజనాలను వాగ్దానం చేసిన పౌరుల సంఖ్యను ప్రభావితం చేసింది. ప్రజలు పెద్ద మొత్తంలో మోసం చేశారు. బిఆర్ఎస్ పార్టీకార్యకర్తగా నటించి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేకు సన్నిహితుడిగా నటించి బాధితులను మోసం చేసిన జి. శ్రీధర్, రాజకీయ నాయకులతో ఉన్న కొన్ని ఫోటోలను చూపించాడు. ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ పథకం ద్వారా బాధితులకు ప్రయోజనాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రయోజనాలను పొందడానికి ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఇతర ఖర్చులను చెల్లించాలని బాధితులను కోరారు. అయితే, వాగ్దానం చేసిన ప్రయోజనాలు ఎన్నడూ కార్యరూపం దాల్చలేదు, బాధితులకు గణనీయమైన ఆర్థిక నష్టాలు మిగిలాయి. జియో ఉద్యోగిగా పనిచేస్తున్న ఇతర నిందితుడు ప్రదీప్ ప్రసాద్ సహాయంతో నిందితుడు జి. శ్రీధర్ ఫోటోషాప్ సాఫ్ట్వేర్ సహాయంతో ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ స్కీమ్ నకిలీ కేటాయింపు లేఖలను తయారు చేసి బాధితులకు అసలు కేటాయింపుగా ఇచ్చాడు. ఈ రోజు, నిందితులైన జి శ్రీధర్ ప్రదీప్ ప్రసాద్లను సుచిత్రలోని గోదావరి హెూమ్స్ వద్ద అరెస్టు చేసి, కొన్ని నకిలీ కేటాయింపు లేఖలు, కారు, ల్యాప్ ట్యాప్, కంప్యూటర్, వెబ్ కెమెరా, ప్రింటర్, స్కానర్ మరియు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఈ విషయంలో తదుపరిదర్యాప్తుకొనసాగుతోంది. బాలనగర్ ఎసిపి పి. నరేష్ రెడ్డి, తెలిపారు.

## పోలీసులు రేవంత్‌రెడ్డికి
# కట్టుబానిసలుగా పనిచేస్తున్నారు, కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** తెలంగాణ పోలీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం జులై26) హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఎవరూ సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని ఆరోపించారు.

# హాస్టల్ విద్యార్థి మృతి

## గ్యాస్ ట్రబుల్ కారణంతోనేనా ?

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 26:** కూకట్‌పల్లి విషాదం చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థి కేపీహెచ్‌బీలో స్నేహితులతో కలిసి ఉండగా మృతి చెందాడు. మృతికి గ్యాస్ ట్రబుల్ కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... మంచిర్యాల జిల్లా, కుందారం, జైపూర్‌కు చెందిన బొప్పెన మధుమోహన్ (23) దిల్‌సుఖ్‌నగర్ బాలుర హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. జూలై 24, 2025న అతను కేపీహెచ్‌బీ ఐదో ఫేజ్‌లో తన స్నేహితులను కలవడానికి వచ్చాడు. జూలై 25, 2025న మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత తనకు గ్యాస్ ట్రబుల్ ఉందని, అందుకు టాబ్లెట్ వేసుకున్నానని స్నేహితుడు కార్తీక్‌కు చెప్పాడు. అనంతరం కార్తీక్, యశ్వంత్, ప్రణయ్, అజామ్ అనే స్నేహితులతో కలిసి నిద్రపోయాడు. అయితే, సాయంత్రం టీ తాగడానికి మధుమోహన్‌ను లేపడానికి స్నేహితులు ప్రయత్నించగా, అతను స్పృహ లేకుండా పడి ఉన్నాడు. వెంటనే రాత్రి 8 గంటల సమయంలో అతనిని రామ్‌దేవ్ రావు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మధుమోహన్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ విషయాన్ని మధుమోహన్ స్నేహితుడు సాయి ఫోన్ ద్వారా మధుమోహన్ తండ్రి బాపు బొమ్మెనకు తెలియజేశాడు. వెంటనే ఆసుపత్రికి చేరుకున్న బాపు బొమ్మెన, తన కొడుకు చనిపోయాడని తెలుసుకుని విషాదంలో మునిగిపోయాడు. ఈ ఘటనపై బాపు బొమ్మెన ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హెడ్ కానిస్టేబుల్ కె. బాబురావు దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థి మృతికి గల కారణాలపై పోలీసులు మరింత లోతుగా విచారిస్తున్నారు.

# రామాలయానికి సంగీత వాయిద్యాలు బహుకరణ




**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** జిన్నారం మండల కేంద్రంలోని కోదండ రామాలయానికి గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి భజన సంగీత వాయిద్యాలను విరాళంగా అందజేశారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నెలరోజులపాటు ఆలయంలో జరిగే భజన కార్యక్రమాలకు 35 వేల రూపాయల విలువగల హార్మోని, తబలా, తాళాల సంగీత పరికరాలను జిన్నారం గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజు, సారా బాబూలాల్, ఇంద్రసేనారెడ్డి, భోజిరెడ్డి, నీలం నర్సింలు విరాళంగా అందజేశారు. భజన కార్యక్రమాలకు సంగీత పరికరాలను అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పాల్వంచ జులై 26 నవభూమి ప్రతినిది:** పట్టణ పరిధి లోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి సమీపంలో గల భద్రాచలం కు వెళ్లే ప్రధాన రహదారి పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబంధించి పోలీసుల, స్థానికుల కథనం మేరకు....కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన కూరపాటి రాజు (32) తన ద్విచక్ర వాహనం పై భద్రాచలం వైపు వెళుతున్న తరుణం లో అతని వాహన అదుపు తప్పి డివైడర్ ను బలంగా ఢీ కొంది. దీంతో రాజు తల కు బలమైన గాయాలు కావటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

# ప్రభుత్వాలు మారిన రోడ్ల పరిస్థితులు మారడం లేదు

■ **రోడ్డుపై బీజేపీ నాయకులతో కలిసి నిరసన తెలిపిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**




**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** ప్రభుత్వాలు మారిన రోడ్ల పరిస్థితులు మారడం లేదని సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి అన్నారు.శనివారం భారతీయ జనతా పార్టీ పటాన్ చెరు మండల అధ్యక్షులు కావలి వీరేశం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పటాన్ చెరు నుండి ఇంద్రేశం మీదుగా చిన్న కంజర్ల,పెద్దకంచెర్ల, శివానగర్ మీదుగా దౌల్తాబాద్ జిన్నారం వెళ్లే ప్రధాన రహదారి గత ఆరేడు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని,ఆ రోడ్డును వెంటనే వేయాలని బీజేపీ నాయకులతో కలిసి శనివారం సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి రోడ్డుపై నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలనుండి రోడ్డు వేయకపోవడం సిగ్గుచేటని, ప్రభుత్వాలు మారిన రోడ్డు పరిస్థితి మారడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి,జిల్లా నాయకులు అల్లం రాజిరెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు కూతురు రవీందర్, మండల ఉపాధ్యక్షులు ధనుంజయ గౌడ్, నాగరాజు,మల్లేశం యాదవ్, యువ మోర్చా అధ్యక్షులు బాలకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు గణపతిరాజ, సంజీవ్ కుమార్,మండల నాయకులు వేణుగోపాల్, నవీన్ కుమార్, మండల కార్యదర్శి సురేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ విష్ణువర్ధన్, రాకేష్,కే.మల్లేశం, నాగేష్,శక్తి కేంద్ర ఇన్చార్జులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు నాగరాజు, విష్ణువర్ధన్, రవీందర్, శివానగర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ పుత్ రావాలి, కావాలి అంటున్న కురవి మండల ప్రజలు







**మహబూబాబాద్ జులై 26 నవభూమి ప్రతినిధి:** మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ అంటే మహబూబాబాద్ జిల్లాలో తెలియనివారు ఉండరు. ఒక ప్రక్క సేవా కార్యక్రమాలు, మరో ప్రక్క రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన తీరుతో అందరికీ సుపరిచితుడయ్యాడు. మహబూబాబాద్ జిల్లా

కురవి మండలంలోని పూర్వ రాజోలు గ్రామం, ఇటీవల ఏర్పడిన హరిదాస్ తండా గ్రామములోని బాలుతండాలో 1980వ సంవత్సంలో ఒక గిరిజన వ్యవసాయ కుటుంబంలో రాజ్ పుత్ జన్మించారు. విద్యాబ్యాసం పూర్వ ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బాల్యంలోనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఆకర్శించి విద్యార్థి దశలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్.యస్.యు.ఐ విభాగంలో విద్యార్థి దశలో చురుకైనా పాత్ర పోషించి విద్యార్థులకు అండగావున్నారు. అనంతరం బాల్యంలోనే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషిచేస్తూ డోర్నకల్ నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలకు సుపరిచితులుగా ఉన్నారు. అదేవిదంగా డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కొరకు ఆహర్నిశలు కృషి చేసి వారిని గెలిపించేందుకు ఏనలేని కృషి చేసారు. పదవులకు కొరకు చూడకుండా ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ఎంతగానో కష్టపడ్డారు. గత మునుగోడు ఉప ఎన్నికల్లో సుమారు ఒక నెల రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ గెలువు కొరకు రాజ్ పుత్ శ్రమించిన నాయకుడు. భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మహోన్నతమైన పాదయాత్రలో వారికి మద్దతుగా తెలంగాణ వ్యప్తంగా నడిచి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి దోహద పడ్డారు. 2023 లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఢిల్లీలోని అఖిల భారత్ కాగ్రెస్ కమిటీ కార్యాలయంలో కలిసి వారి అస్సీసులు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ ల అస్సీసులు ఉన్న వ్యక్తి రాజ్ పుత్. సామాజిక నేపథ్యం చూసి నట్లైతే అన్ని వర్గాల పేద ప్రజలకు, అనాధలకు, వితంతువులకు, రెక్కాడితే డొక్కాడని పేద ప్రజలకు నేనున్నానని వారికి సేవచేయాలని మంచి మనస్సుతో డేస్టినీ ఫౌండేషన్ అనే సేవా సంస్థను స్థాపించి గత 15 సంవత్సరాలుగా దిక్కులేని వారికి, అనాథ బాలబాలికలకు, పేదలను అక్కున చేర్చుకున్నారు.

ఆనాథలు డెస్టినీ ఫౌండేషన్ సంస్థ, అమ్మ అనాథ ఆశ్రమం ద్వారా సుమారు 50 అనాథ పిల్లలకు వసతి, విద్య, పేదలకు నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం చేస్తూ పేద కుటుంబాల విద్యార్థులకు పుస్తకాలు, బుక్స్, స్కూల్ బాగ్స్ విద్యకు కావాలసిన ఇతర సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నారు. స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోతు రాంచందర్ నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అండదండలు పుష్కలంగా ఉండటంతో పాటు

ఈసారి కురవి మండల జడ్.పి.టి.సి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోతు కిషన్ లాల్ రాజ్ పుత్ ని భారీ మెజారిటీతో గెలుపించుకోవటానికి కురవి మండల ప్రజలు ఏంతో ఆతురతతో ఎదురు చూస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కురవి మండలంలో అన్ని వర్గాల ప్రజల మద్దతున్న మాలోతు కిషన్ లాల్ రాజ్ పుత్ కి జడ్ పి టి సి గా అవకాశం కల్పించాలని కురవి మండల ప్రజలు పార్టీలకు అతీతంగా కోరుతున్నారు

# తెలంగాణలో జాగృతిని బలోపేతం చేయాలి: కల్వకుంట్ల కవిత

**కుత్బుల్లాపూర్ - జూలై 26:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ లో జాగృతి నీ బలోపేతం చేయాలనీ తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షులు,బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.శనివారం కొంపల్లిలో ఓ ఫంక్షన్లో హల్ లో ఏర్పాటు చేసిన.లీడర్, శిక్షణ తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాజకీయ ఎదుగుదలకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో దోహదం పడుతాయన్నారు. జాగ్రతి సంస్థ సభ్యులు కలిసి, బలోపేతం చేయాలన్నారు. లీడర్ గా ఏదుగాలంటే రాజకీయంగా ఎదిగినపుడే లీదరుగా అవకాశాలు ఉంటాయన్నారు. తెలంగాణ అన్ని జిల్లాల్లో శిక్షణ తరుగతులు ఏర్పాటు చేసుకోని ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో ఉన్న జాగృతి నాయకులు, కార్యకర్తలు, సిద్ధం కావాలన్నారు.ఈ సమావేశం లో




ఆయా జిల్లాల నుంచి జాగృతి నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# మంద కృష్ణ మాదిగ సన్మానంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 26:** దళిత, బహుజన, పీడిత వర్గాల హక్కుల కోసం కొన్ని ఏళ్ళుగా పోరాటం చేస్తున్న ప్రముఖ దళిత నాయకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకు ఘన సన్మానం చేశారు. బోయిన్‌పల్లి మల్లారెడ్డి గార్డెన్స్‌లో మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆలయ బాలయ్ కార్యక్రమంలో ఈ సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర కోయిల, గనులు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు లు హాజరై మంద కృష్ణ మాదిగకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ...మంద కృష్ణ మాదిగ దశాబ్దాలుగా దళితుల వర్గీకరణ, హక్కుల సాధన కోసం చేపట్టిన ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, బీజేపీ కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి కలిసిన సిజిఆర్



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామలలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయన సేవలు విశిష్టంగా నిలవాలని అకాంక్షించారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, భాస్కర్, రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ, బీరప్ప, జైపాల్ రెడ్డి, నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బైక్ ప్రమాదం, చికిత్స పొందుతూ మృతి

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. జులై 18వ తారీకు గడ్డపోతారంలోని ఆలీనగర్ దగ్గర ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఎలక్ట్రికల్ స్థంబాన్ని ఢీ కొట్టడం జరిగింది. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి గాగిల్లాపూర్ కు చెందిన అంకన్నగారి శివరాముడు(39 ) శనివారం చికిత్స పొందుతూ ఇఎస్ఐ ఆసుపత్రిలో మృతి చెందినట్లు బొల్లారం ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి తెలిపారు.వెనకాల కూర్చున్న నాగేశ్వర్ రావు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని మృతుని కుమారుడు అగ్నేశ్వర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవిందర్ రెడ్డి తెలిపారు

# ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ■ బాలానగర్ సీఐ నర్సింహా రాజు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 26:** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం వచ్చే 48 గంటలు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. వర్షాల నేపథ్యంలో ఎక్కడైనా వరదలు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భాల్లో బాలానగర్ పోలీసు స్టేషన్ ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు విద్యుత్ స్తంభాలు, మాన్ హోల్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సహాయం అవసరమైన వారికోసం అత్యవసర నంబర్లు బాలానగర్ పోలీస్ స్టేషన్: 8712663209, సెక్టార్ 1 ఎస్ఐ వినోద్: 8712554136, సెక్టార్ 2 హాజీ మియా: 8712663384, సెక్టార్ 3 అండ్ 4 సరితా పటేల్ రెడ్డి: 8712663201, హైడ్రా కంట్రోల్ రూమ్: 040-29555500, 8712663209, 9000113667, ఐసీసీసీ కంట్రోల్ రూమ్: 8712674000 లను సంప్రదించాలని కోరారు. ఈ నంబర్లు 24 గంటలూ అందుబాటులో ఉంటాయని, ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా వెంటనే స్పందించి సహాయం అందించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని సీఐ నర్సింహా రాజు తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు.

# మనదేశానికి దేశానికి ప్రధాని పీవీని అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీకే దక్కింది

## ■ ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి

## ■ విద్య సమూల మార్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది

## ■ సకల భావజాల మదనమే నిజమైన యూనివర్సిటీ











**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** ప్రజా ప్రభుత్వం అన్ని భావజాలాలకు ద్వారాలు తెరిచింది.. స్వేచ్ఛను కల్పించింది. నియంత్రణ, ఒత్తిడి మా ప్రభుత్వ పాలసీ కాదు విశ్వవిద్యాలయాలు అద్భుత వైజ్ఞానిక కేంద్రాలు దశాబ్ద కాలంగా ఉస్మానియా యూనివర్సిటీలో భావ స్వేచ్ఛ లేకుండా పోయింది నైపుణ్యం కలిగిన విద్యార్థులను అందించి, ఉపాధి కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం.. ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం చకచకా సాగుతుంది, ఐటిఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఈ రాష్ట్ర గతినే మారుస్తాయి యూనివర్సిటీ విద్యార్థుల ఎనర్జీ, ఎడ్యుకేషన్ ప్రపంచానికి దిక్సూచిగా మారాలి విద్యారంగం సమూల మార్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గత 10 సంవత్సరాలు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం లేదు, ప్రొఫెసర్ల రిక్రూట్మెంట్లు లేవు యూనివర్సిటీలు నిర్వీర్యం కాకూడదనే మా ప్రభుత్వం రాగానే సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులను వైస్ ఛాన్సలర్లుగా నియమించాం, ప్రొఫెసర్ల నియామకం ప్రారంభించామని తెలిపారు. నైపుణ్యం లేని విద్య మూలంగా భవిష్యత్తు అంధకారంగా మారుతుందని భావించిన మా ప్రభుత్వం మొట్టమొదటి స్కిల్ యూనివర్సిటీని ఫ్యూచర్ సిటీలో చకచకా నిర్మిస్తున్నాం అని తెలిపారు. రాష్ట్రంలోని 100 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని తెలిపారు. కోటి ఉమెన్స్ కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి భవన నిర్మాణానికి 500 కోట్లు కేటాయించామని తెలిపారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం కాస్మోటిక్ చార్జీలు రెండు వందల శాతం పెంచి బెస్ట్ డాక్టర్లతో మెనూ రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించి ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో 25 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం ఇవి ఈ రాష్ట్ర గతినే మార్చి దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ దేశానికి ప్రధాని పీవీని అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీకే దక్కింది అన్నారు. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ దేశాన్ని గ్లోబలైజేషన్, మోడ్రనైజేషన్ పేరుతో గట్టెక్కించారని తెలిపారు. అనేకమంది బ్యూరోక్రాట్లు, సైంటిస్టులు, రాజకీయ నాయకులను, మేధావులను ఉస్మానియా యూనివర్సిటీ అందించింది అన్నారు. ఇక్కడ చదువు పూర్తి చేసుకుని బయటికి వెళ్తున్న విద్యార్థులు ఉద్యోగాలు పొంది కుటుంబాలకు అండగా ఉండటమే కాదు... విధాన నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి తోడ్పడాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

మాక్సిజం, మావోయిజం, గాంధీ ఇజం అన్ని భావాలు మదనం జరిగితేనే నిజమైన యూనివర్సిటీ అన్నారు. మా ప్రభుత్వం నియంత్రణ, ఒత్తిడి, అనగదొక్కడం వంటి వాటికి వ్యతిరేకం అది మా విధానం కాదు అన్నారు. ఒక ఫిలాసఫర్ చెప్పినట్టు మీ వాదనతో నేను ఏకీభవించకపోవచ్చు కానీ మీ చెప్పే హక్కును నా ప్రాణం ఉన్నంత వరకు రక్షిస్తా అన్నారు. ఆ విధంగానే రాష్ట్ర ప్రభుత్వం అందరికీ స్వేచ్ఛనిచ్చిందని తెలిపారు. యూనివర్సిటీలో జరగాల్సిన చర్చ, భావ స్వేచ్ఛ దశాబ్ద కాలంగా లేకుండా పోవడంతో ఈ రాష్ట్రానికి నష్టం జరిగిందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. గత పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రత్యక్షంగా చూశాను ఏ భావం వ్యక్తం చేసిన ఎవరు ఏం చేస్తారో అన్న ఆందోళన అందరి ముఖాల్లో కనిపించేది అన్నారు. గత ఎన్నికలకు ముందు నాలుగు మాసాల పాటు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట తాను చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి అనేక అంశాలు తనకు వివరించారని తెలిపారు. ఈ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం తీసుకురావాలి, సంపద అంతా ప్రజలకు పంచాలి అంటూ పాదయాత్ర ద్వారా మాలో నమ్మకం పెరిగిందని తనతో కలిసి నడిచిన అనేకమంది మహిళలు చెప్పిన విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. అందుకే మేము అధికారంలోకి రాగానే మొదట అందరికీ స్వేచ్ఛ ఇచ్చామని, అన్నివాదాలు వినేందుకు ప్రభుత్వ తలుపులు బార్లా తెరిచామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఎనర్జీ, ఎడ్యుకేషన్ ప్రపంచానికి దిక్సూచిగా మారాలి అని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుంది అది కూడా ప్రపంచంతో పోటీపడే ఇంగ్లీష్ మీడియం ద్వారానే అది సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇటీవల తాము చేపట్టిన సమగ్ర ఆర్థిక ,సామాజిక, రాజకీయ, విద్య మరియు కుల సర్వేలో అభివృద్ధికి ఉత్పత్తి రంగం అయిన భూమికంటే చదువు కూడా అభివృద్ధికి అతి ముఖ్యమైన అంశమని తేలిందని తెలిపారు. యూనివర్సిటీలో ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలని ప్రిన్సిపాల్ కోరారు సీఎం దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వీసీ కుమార్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# టాటా సంస్థ ఆధ్వర్యంలో పటాన్‌చెరులో ఐటిఐలో నూతన కోర్సులు

- అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా ప్రభుత్వ ఐటిఐలు
- ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు,క్యాంపస్ ప్లేస్మెంట్
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి








**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి -**రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలను టాటా సంస్థ సహకారంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతుందని.. ఆధునిక పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించడంతోపాటు ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని పటాన్ చెరు ఐటిఐ ప్రాంగణంలో నూతన కోర్సులకు సంబంధించిన బ్రోచర్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఐటిఐ ఆవరణలో టాటా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిఐ తో పాటు ఏటీసీ లో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద పరిశ్రమిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఆయా పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో ఐటిఐ తో పాటు ఏటీసీ సెంటర్లు శిక్షణ కేంద్రాలకు ఉపయోగపడతాయని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటిఐ, ఏటీసీ సెంటర్లలో శిక్షణ అందించడం ద్వారా వారిని నిపుణులైన ఉద్యోగులుగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని తెలిపారు.

టాటా సంస్థ తమ సామాజిక బాధ్యతలో భాగంగా 42 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10 వేల అడుగుల విస్తీర్ణంలో ఆధునిక యంత్ర సామాగ్రితో శిక్షణ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల పాటు టాటా సంస్థ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుందని తెలిపారు.

ప్రధానంగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆరు కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారని తెలిపారు.

ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవి) రిపేరింగ్, అడ్వాన్స్ సిఎంసి మిషన్, ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ రోబోటిక్, ఆర్టిసియన్ యూజ్డ్ అడ్వాన్స్ టూల్స్ కోర్స్, బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ కోర్స్, వడ్డువేరు ఉత్పత్తుల రంగంలో ఉండే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరమ్మతులు అంశాల్లో కోర్సులు ప్రవేశపెట్టారని తెలిపారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఈ కోర్సులు చేయడానికి అర్హులని తెలిపారు. ప్రతి సంవత్సరం పైన పేర్కొన 6 కోర్సుల్లో 240 మంది విద్యార్థులు చదువుకోవచ్చని తెలిపారు. ఐటిఐ తో పాటు ఇప్పటికే పటాన్ చెరు పటంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు.

నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవితకు బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇక నుండి ప్రతి సంవత్సరం టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు..

ఐటిఐ ప్రాంగణంలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని.. అతి త్వరలో ప్రతి సమస్యను పరిష్కరించి రాష్ట్రంలోని ఆదర్శ ఐటిఐగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్,. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, టీజీఐఐసి జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ వీర మల్లేష్, పరమేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్లు ఎమ్మెల్యేగా ప్రజలకు ఏం చేశారు ?

## ఎమ్మెల్యే కృష్ణారావుపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి ధ్వజం

- ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం, అధికారులను బెదిరించడం చేశారు
- ఎమ్మెల్యే రోజుకు 2 గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండడు
- ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప నియోజకవర్గానికి చేసిందేమీ లేదు
- హౌసింగ్ బోర్డు స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వమే కాపాడింది
- టీఆర్ఎస్ హయాంలోనే హౌసింగ్ బోర్డు స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు కబ్జాకు గురి అయ్యాయి
- ఫోన్ ట్యాప్ అయిన పేర్లను మీడియా ఎదుట వెల్లడించిన బండి రమేశ్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జులై 27:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండరని, అలాంటి ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదని, హౌసింగ్ బోర్డు భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేటలోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ. 500కే గ్యాస్, 25 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వరి వేస్తే ఉరే అన్న నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేసిందని ఆరోపించారు. రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించిందని రమేష్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే, ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానా యాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం, అధికారులను బెదిరించడం, ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప ఆయన నియోజకవర్గానికి చేసిందేమీ లేదని రమేష్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు. రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. హౌసింగ్ బోర్డు స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వమే కాపాడిందన్నారు. అసలు హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, హౌసింగ్ బోర్డు స్థలాలను కాపాడేందుకు ప్రస్తుత ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుందని రమేష్ తెలిపారు. టీఆర్ఎస్ హయాంలోనే హౌసింగ్ బోర్డు స్థలాలను, ప్రభుత్వ స్థలాలను, చెరువులు, కుంటలను ఆక్రమించి నాయకులు, కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది ఎమ్మెల్యే అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో టీఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడితే, దానిమీద విషం చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూంల కోసం 31 వేలు దరఖాస్తులు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని, కైతలాపూర్‌లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని, తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వనుందని ప్రకటించారు. దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి హయంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయించడంతోపాటు మరెన్నో నిధులను మున్సిపాలిటీకి, జీహెచ్ఎంసీకి ఇవ్వడం జరిగిందన్నారు.

టీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం పదేళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఏమీ జరగలేదని, హౌసింగ్ బోర్డులో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని, ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90 శాతం పూర్తయిందని, 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎమ్మెల్యే ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడాడని రమేష్ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్‌టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, కూకట్‌పల్లిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు, హౌసింగ్ బోర్డులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ఎస్సీ వర్గీకరణకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ సమావేశంలో ఏ, బీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## 2025 సంవత్సరానికిగాను "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్ అవార్డు అందుకున్న డా.నరేష్ కుమార్ గజ్జల





**ఉప్పల్ -నవ భూమి-** 2025 %-% గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్‌లో టీ ఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా.నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డును అందుకున్నారు.వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు. నిష్పక్షపాతమైన, నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు, ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డా.నరేష్ న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి.ఈ గౌరవాన్ని టీ ఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది, ఎందుకంటే డా. నరేష్ మా సంస్థకు చెందిన వారు. తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం మాకెంతో గర్వకారణం. ఇది ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచింది.ఈ అవార్డ్స్‌కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్ ,యెమ్మడి జ్యువెలర్స్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది.ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం, పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగా కొనసాగింది

## కెమిస్ట్రీలో సూర్యానికి డాక్టరేట్ పట్టా



**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 26:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రస్తుతం కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలోని పోతాయిపల్లి గ్రామానికి చెందిన నీరడి సూర్యంకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ఇస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొత్త లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో "సింథసిస్, క్యారెక్టరైజేషన్, ఆప్టికల్, మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఫోటోక్యాటలిటిక్ అండ్ బయలాజికల్ యాక్టివిటీ ఆఫ్ మాంగనీస్, ఎటర్బియం, యట్రియం, నియోడైమియం అండ్ డిస్ప్రోసియమ్ డోప్డ్ కోబాల్ట్ నానోఫెరైట్స్" అనే అంశంపై పరిశోధన చేశారు. ఆయన పరిశోధన పత్రాలు వివిధ జాతీయ అంతర్జాతీయ స్థాయి జర్నల్లలో ప్రచురించబడ్డాయి. ఆయన చేసిన పరిశోధలను పరిశీలించిన యూనివర్సిటీ అధికారులు సూర్యంకు పీహెచ్డీ డాక్టరేట్ పట్టా ప్రకటిస్తూ మీడియా ప్రకటన విడుదల చేశారు. ఆయన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) జాతీయ అర్హత పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు, మిత్రులు, సహచర పరిశోధకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆయన్ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీరడి సూర్యం మాట్లాడుతూ "ఎక్కడో మారుమూల గ్రామంలో నిరుపేద రైతు కుటుంబంలో పుట్టి నేడు వందేళ్ల ఘనమైన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకోవడం ఆనందం వ్యక్తం చేశాడు. డాక్టరేట్ పట్టా పొందడం కోసం ఆయన్ను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, వెన్నుదన్నుగా నిలబడ్డ పరిశోధన పర్యవేక్షకుడు డా. లక్ష్మారెడ్డికి, కెమిస్ట్రీ విభాగాధిపతి ప్రొ.మనోహర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొ. రామచందర్, అధ్యాపకులు ప్రొ. మురళీధర్ రెడ్డి, ప్రొ.విజయ్ కుమార్, ప్రొ. దేవదాస్ మరియు మిత్రులు సహ పరిశోధకులకు కృతజ్ఞతలు తెలిపాడు.

## ఎస్సీ ఎస్టీలపై దాడులు చేస్తున్న నిందితులకు శిక్షలు పడాలి

- బాధితులకు,సాక్షులకు కేసుల అవగాహన కలిగించి కేసులలో పురోగతిని సాధించాలి
- స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం






**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 26:** తరతరాలుగా అవమానాలు అత్యాచారారాలకు గురవుతున్న బాధితులకు అండగా నిలిచి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కొర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆదేశించారు. శనివారంనాడు హైదరాబాదు పరిశ్రమల భవన్ లోని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్,ప్రత్యేక పిపిలతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసుల పురోగతి పై సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ బాధితులకు, సాక్షులకు ముందే బ్రిపింగ్ ఇచ్చి కేసు వివరాల పత్రాలను అందజేయాలన్నారు. పేదలకు సేవ గొప్ప కార్యమన్నారు. రాష్ట్రంలో 33 జిల్లా లలో కేవలం పది ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కొర్టులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సియం,సంక్షేమ శాఖల మంత్రులు,హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టి కి తీసుకవెళుతమన్నారు. ప్రత్యేక కొర్టులు దూరం గా వుండటంతో బాధితులు, సాక్షులు ఇబ్బందులు పడుతున్నారు. కొర్టు వాయిదాలకు హాజరయ్యే బాధితులకు,సాక్షులకు చట్టం రవాణా, బోజన చార్జీలు చెల్లించె విధంగా చర్యలు రీసుకుంటామన్నారు. ప్రత్యేక కొర్టుల వారిగా పెండింగ్ కేసుల వివరాలను తమకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ప్రాసిక్యూషన్ సాంబశివరెడ్డి, ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టుల పిపిలు,కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్,రాము బాబు నాయక్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శిపి.శంకర్ పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి

- జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- హకీంపేటలో ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్
- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**శామీర్‌పేట, జులై 26 (నవభూమి ప్రతినిధి) :** స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. శనివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధి హకింపేటలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ, పెప్మా సంయుక్తంగా నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ లో పిండివంటలు, అల్లికలు, చేతివృత్తుల కళాఖండాలు చాలా బాగున్నాయని మార్కెటింగ్ లో మెలకువలు నేర్చుకుంటే మహిళలు వ్యాపారం విస్తరించి అధిక లాభాలను పొందవచ్చని అన్నారు. దీని ద్వారా త్వరగా మరింత ధనవంతులుగా కావచ్చని ఆమె అన్నారు. మహిళా శక్తి గ్రూపులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని, మహిళలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ తూంకుంట మున్సిపాలిటీ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్తంగా ఫుడ్ ఫెస్టివలను నిర్వహించడం జరిగిందని, ఇందులో మొత్తం 30 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సహజ సిద్ధంగా తయారు చేయబడిన పిండివంటలు, చేతివృత్తుల అల్లికలు, ఇతర వస్తువులను ప్రదర్శనకు ఉంచామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వంద రోజుల ప్రణాళిక స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్, మున్సిపాలిటీ మేనేజర్ శ్రవణ్ కుమార్, డిఈ సునీత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కన్నేశ్వర్ రావు, జవాన్ మస్కూరి నరేష్, సిసి భానుచందర్, జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి. మున్సిపాలిటీ సిబ్బంది, గురుకుల మహిళ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.










# బోనాల జాతరలో అమ్మవారికి సమర్పించిన చీరల వేలం నేడు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 26:** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగ సందర్భంగా వచ్చిన ప్రసాదం చీరలను, భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరలను 27-07-2025 ఆదివారం రోజున ఉదయం గం.10-35 నిమిషాలకు దేవాలయం దగ్గర వేలంపాట జరుగుతుందని ప్రధాన కార్యదర్శి నిమ్మ అశోక్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి చీరల వేలం పాటలో పాల్గొనాలని దేవాలయం కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# మాలలకు న్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రితో చర్చించండి





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 26:** మైనింగ్ మరియు కార్మిక మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని శనివారం సచివాలయంలో కలిసి 22 రోస్టర్ పాయింట్ వల్ల మాల కమ్యూనిటీ జరుగుతున్న నష్టం పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.. ముఖ్యమంత్రి, మరియు మంత్రివర్గం దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం చేసే విధంగా మీరు బాధ్యత తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి విద్యా, ఉద్యోగ రంగంలో మాలలకు.. రోస్టర్ కేటాయింపులో న్యాయం జరగకపోతే... మాల సమాజం పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తుందని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బేర బాలకృష్ణ, జైసి సంఘాల నాయకులు రవి ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరుడు లాన్స్ నాయక్ రామ్ చందర్‌కు నివాళులు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జులై 26 :** అల్వాల్ పట్టణ పరిధి బొల్లారంలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో దేశం కోసం పోరాడి అమరుడైన లాన్స్ నాయక్ రామ్ చందర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి మోయి సుజాత, మహిళా మోర్చా ఆఫీస్ సెక్రటరీ మరిపి ప్రసన్న, బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోయి ప్రదీప్, పాల్గొన్నారు

# గీతాంజలి ఒలింపియాడ్ హైస్కూల్‌లో విద్యార్థుల ప్రమాణ స్వీకార మహోత్సవం







**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 26:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గీతాంజలి ఒలింపియాడ్ హై స్కూల్‌లో విద్యార్థి క్యాబినెట్ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 17న ప్రిన్సిపాల్ శ్రీమతి ఉమా వెంకట్ ఆధ్వర్యంలో క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించగా, ఈ రోజు నూతనంగా ఎన్నికైన విద్యార్థుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్య అతిథులుగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరయ్యారు. విద్యార్థుల చేతుల మీదుగా గౌరవ వందనం స్వీకరించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ...ఎన్నికైన విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో మంచి ప్రవర్తనతో ఆదర్శంగా ఉండాలని కోరారు. విద్యా జీవితంలోనే పౌర బాధ్యతల గురించి తెలుసుకోవడం మంచి అభివృద్ధికి నాంది అని అన్నారు. కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత పుట్టి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ పసుపులేటి ఉమా వెంకట్ తదితరులు పాల్గొన్నారు. సభకు హాజరైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎం.డి. ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల స్మశానవాటికలో వసతులు కల్పించాలి

- ఎమ్మెల్యే గాంధీకి ఎస్సీ బస్తీవాసుల వినతిపత్రం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 26:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల ఎస్సీ బస్తీ స్మశానవాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సమస్యల గురించివివరించడంతో ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందించారు. కాలనీలో స్మశానవాటికను అభివృద్ధి చేయాలని, ప్రహరి గోడను నిర్మించాలని, మంచినీటి వసతి కోసం బోర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, బర్నింగ్ ప్లాట్ ఫాంలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నిధులు మంజూరు చేసి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, స్మశానవాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, స్నానపు గదులు, మంచినీటి వసతి, దహన సంస్కరణ వాటిక, విద్యుత్ దీపాలు, సీసీ రోడ్లు అతి త్వరలో చేపట్టి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకుడు మంత్రిప్రగడ సత్యనారాయణ, నల్లగొండ వాసులు రాజేంద్ర, ప్రభాకర్, డానియల్, చందర్, తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో బాలికలను ప్రోత్సహిద్దాం

- మహిళలని ఛాంపియన్లుగా ప్రోత్సహిద్దాం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి
- అస్మిత - ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ 2025-26ప్రారంభం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** క్రీడల్లో బాలికలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. ఈరోజు ఎల్ బి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఖేలో ఇండియా- అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-26ను ఆయన ముఖ్య అతిథి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిక్ బాక్సింగ్ క్రీడా కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాకుండా ఆత్మ రక్షణకు ఆత్మస్థైర్యానికి ఉపయోగ పడుతుందని ఇటువంటి క్రీడలలో విద్యార్థినీలను బాలికలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహక విధానాల వల్ల అనేక క్రీడా పోటీలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించుకోవడం జరుగుతుందని, అదేవిధంగా పలు జాతీయ అంతర్జాతీయ పోటీలకు మన రాష్ట్ర క్రీడాకారులు ఎంపిక అవుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా విధానంలో క్రీడల్లో బహుముఖంగా ప్రోత్సహించే విధంగా పటిష్టమైన నిబంధనలు రూపొందించమని తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఏ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, గత ఆరు నెలల్లోనే ఖేలో ఇండియా "అస్మిత" రోయింగ్ ఫుట్ బాల్ పోటీలు నిర్వహించుకున్నామని అదేవిధంగా కిక్ బాక్సింగ్ పోటీలను కూడా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. 18 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడం ఇందుకు స్పోర్ట్స్ అథారిటీ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు కార్యదర్శి మహిపాల్ ఉపాధ్యక్షులు బాలాజీ కోశాధికారి పి. శ్రీనివాస్ సహాయ కార్యదర్శి నరసింగరావు, శేఖర్ ,భాగ్యరాజ్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో ఘనంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జులై 26 :** అల్వాల్ సర్కిల్, మచ్చ బొల్లారంలోని ఉజ్వల భూలక్ష్మమ్మ దేవాలయంలో శనివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. మచ్చ బొల్లారం లోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భారీగా బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా తరలివెల్లి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు చింత వెంకటేష్, నర్సింగ్ రావు, జి వెంకటేష్, రాజయ్య, యాదగిరి, సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా దాత్రిక రాధ కృష్ణ



**మేడ్చల్- జూలై 26:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ పరిధిలోని శ్రీ దాక్షాయని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త, చైర్మన్ గా దాత్రికరాధాకృష్ణనుకొనసాగిస్తూఎండోమెంట్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో దేవాదాయ శాఖ ఉత్తర్వుల ప్రకారం దాత్రిక రాధాకృష్ణను ఆలయ ధర్మకర్త, చైర్మన్ గా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ప్రణీత్,ఆలయఈవోకృష్ణమాచార్యులు మీడియాతో మాట్లాడుతూ. శ్రీ ద్రాక్షాయని సమేత రామలింగేశ్వర దేవస్థాన ధర్మకర్తగా, చైర్మన్ గా దాత్రిక రాధాకృష్ణ కొనసాగుతారని వారు వెల్లడించారు. ఆలయానికి సంబంధించిన కార్యకలాపాలన్నీ దాత్రిక రాధాకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అయ్యప్ప, కార్తీక్ లు రాధాకృష్ణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దాత్రిక శ్రీనివాస్ మూర్తి బాబ్జీ, ఆలయ కమిటీ సభ్యులు రుద్ర జనార్దన్, ఎం శ్రీనివాస్ చారి, తోట రాజు, ఏ శ్రీనివాస్ గౌడ్, ఆర్ సంతోష్ గౌడ్, కే నర్సింగరావు, జలంధర్ రెడ్డి, కార్తీక్, శివాజీ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - జూలై 26:(నవభూమి ప్రతినిధి)-** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా హైదరాబాద్

- అప్పటికీ... ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో ఎన్నో మార్పులు
- సమానత్వ శిల్పులు, హక్కుల సంరక్షకులు న్యాయవాదులు
- 'వృత్తిగా కాదు... సమాజం పట్ల బాధ్యత'గా చూడాలని యువ న్యాయవాదులకు మంత్రి శ్రీధర్ బాబు సూచన





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** ప్రపంచ యవనికపై తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైదరాబాద్ 'ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్' గా మారుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025 %-% హైదరాబాద్ ఎడిషన్' ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఒక న్యాయవాదిగానే నా ప్రస్థానం మొదలయ్యింది. ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చాను. అప్పటికీ... ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో అనేక మార్పులొచ్చాయి. ముఖ్యంగా టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరిగింది. ఏఐ ఆధారిత న్యాయ పరిశోధన, వర్చువల్ కోర్టు రూమ్‌లు, రియల్ టైమ్ కేసు ట్రాకింగ్, ఈ-ఫైలింగ్ లాంటివి అందుబాటులోకొచ్చాయి' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. న్యాయవాదులు కేవలం కోర్టు అధికారులు మాత్రమే కాదని, సమానత్వాన్ని అందించే వాస్తు శిల్పులు, రాజ్యాంగం దేశ ప్రజలకు ప్రసాదించిన హక్కులకు సంరక్షులని కొనియాడారు.

**ఇప్పుడు కేవలం న్యాయ నిపుణులే కాదు...**

'ఇప్పుడు న్యాయవాదులు అంటే కేవలం న్యాయ నిపుణులు మాత్రమే కాదు. బిజినెస్ ఎనేబులర్లు, కాంప్లియెన్స్ నావిగేటర్లు, టెక్ ఇంటిగ్రేటెడ్ అడ్వైజర్లు. అడ్మినిస్ట్రేషన్ పరంగా న్యాయపరమైన



కార్యకలాపాల కోసం 63 శాతం పెద్ద భారతీయ కంపెనీలు ఏఐ, ఆటోమేషన్ పైనే ఆధారపడుతున్నాయని నాస్కామ్ లీగల్ టెక్ రిపోర్ట్ %-% 2025 స్పష్టం చేస్తోంది. హైదరాబాద్ లో 120కి పైగా స్టార్టప్ కంపెనీలు ఈ-డిస్కవరీ, డిస్ప్యూట్ అనలిటిక్, వర్చువల్ ఐపీఆర్ ప్లాట్ ఫామ్స్ తదితర రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్నాయి' అని అన్నారు.

**5 కోట్లకు పైగా పెండింగ్ కేసులు...**


'దేశంలోని వివిధ న్యాయస్థానాల్లో 5.15 కోట్లకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గతేడాది డిసెంబర్ లో కేంద్రం ప్రకటించింది. వీటిలో కేవలం జిల్లా న్యాయస్థానాల్లోనే 4.56 కోట్ల కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. తెలంగాణలోనూ 10 లక్షలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆలస్యమైన న్యాయం... నిరాకరించబడిన న్యాయంతో సమానం' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు...**

'న్యాయవాద వృత్తిని కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు. సమాజం పట్ల ఒక బాధ్యతగా భావించాలి. చట్టాన్ని తెలుసుకోవడమే కాదు... మార్పులకు అనుగుణంగా సంక్లిష్ట సమస్యలను పరిష్కరించే నేర్పును అలవర్చుకోవాలి. నిజమైన క్లయింట్ కేవలం మిమ్మల్ని నియమించుకున్న వ్యక్తి లేదా సంస్థ మాత్రమే కాదు. మీపై ఆధారపడిన వ్యవస్థ అని కూడా గుర్తించాలి. రాజ్యాంగ పీఠిక ప్రకారం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందించేందుకు కృషి చేయాలి. ఎల్లప్పుడూ న్యాయం పక్షానే ఉండాలి' అని యువ న్యాయవాదులకు సూచించారు. కార్యక్రమంలో లెక్స్ విట్ నెస్ ప్రతినిధులు అభిజిత్, శ్రీనివాస్, పలు కంపెనీల లీగల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల మోసం

- పోలీసులను ఆశ్రయించిన మోసపోయిన బాధితులు
- నకిలీ పత్రాలతో రూ. 3 లక్షలు వసూళ్లు




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 26:** ఇంజినీరింగ్ బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు క్లియర్ చేయిస్తామని నమ్మబలికి, రూ. 3 లక్షలు వసూలు చేసి నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ ఇచ్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మోసపోయిన బాధితుడు కేపీహెచ్‌బీ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...జగద్గిరిగుట్ట, పాపిరెడ్డి నగర్‌కు చెందిన పొత్తూరు సాయి వెంకట హర్షిత్ (23) బీటెక్ బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు కలిగి ఉన్నాడు. బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు సర్టిఫికెట్లు ఇస్తారని స్నేహితుల ద్వారా తెలుసుకుని, 2023లో హైదర్ నగర్ లోని సంగీత మొబైల్ షాప్ సమీపంలో ఉన్న శ్రీ వ్యాస కన్సల్టెన్సీ కార్యాలయాన్ని సంప్రదించాడు. అక్కడ పరిచయమైన హర్షి అనే వ్యక్తి, తాను కన్సల్టెన్సీ భాగస్వామినని, గతంలో చాలా మందికి బ్యాక్‌లాగ్‌లు క్లియర్ చేసి సర్టిఫికెట్లు ఇప్పించానని చెప్పాడు. హర్షిత్‌కు 4 బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉన్నాయని తెలుసుకున్న హర్షి, వాటికి రూ. 3 లక్షలు చెల్లించాలని కోరాడు. మావూరి మహేష్ పేరుతో ఉన్న 8885757579 నంబర్‌ను ఇచ్చాడు. హర్షి మాటలు నమ్మిన హర్షిత్, ఫోన్‌పే ద్వారా మూడు విడతల్లో రూ. 1,50,000 బదిలీ చేశాడు. ఆ తర్వాత మిగిలిన రూ. 1,50,000 నగదు రూపంలో చెల్లించాడు. మొత్తం రూ. 3 లక్షలు తీసుకున్న హర్షి, సెప్టెంబర్ 2023లో ఉత్తరప్రదేశ్‌లోని వీర్ బహదూర్ సింగ్ పూర్వాంచల్ విశ్వవిద్యాలయం, జౌన్‌పూర్ పేరుతో బీటెక్ సర్టిఫికెట్ ఇచ్చాడు. ఈ సర్టిఫికెట్‌తో హర్షిత్ డిసెంబర్ 22, 2023న ఢిల్లీలో జరిగిన ఒక ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. అక్కడ అతని సర్టిఫికెట్‌ను తిరస్కరించారు. ఆగస్టు 5, 2024న గచ్చిబౌలిలో జరిగిన మరో ఇంటర్వ్యూలో కూడా అదే జరిగింది. ఈ విషయాన్ని శ్రీ వ్యాస కన్సల్టెన్సీ వారికి చెప్పగా, ఎలాంటి సమస్య ఉండదని, అంతా సవ్యంగానే ఉంటుందని నమ్మబలికారు. ఆగస్టు 23, 2024న ముంబైలో జరిగిన ఇంటర్వ్యూలో కూడా సర్టిఫికెట్ నకిలీదని తిరస్కరించడంతో హర్షిత్‌కు అనుమానం బలపడింది. నవంబర్ 18, 2024న అమెరికా వెళ్లడానికి నానక్ రామ్‌గూడ, గచ్చిబౌలిలోని ఒక కన్సల్టెన్సీని సంప్రదించగా, అక్కడి వారు హర్షిత్ సర్టిఫికెట్ నకిలీదని నిర్ధారించారు. శ్రీ వ్యాస కన్సల్టెన్సీ ఇచ్చిన సర్టిఫికెట్‌ను తీసుకుని, హర్షిత్‌ను బయటకు పంపేశారు. వెంటనే హర్షిత్, శ్రీ వ్యాస కన్సల్టెన్సీ వారిని నిలదీయగా, వేరే దేశానికి పంపుతామని హామీ ఇచ్చి, ఆ తర్వాత స్పందించడం మానేశారు. నెల రోజుల తర్వాత, గచ్చిబౌలి కార్యాలయంలో హర్షిత్ సమర్పించిన సర్టిఫికెట్లు నకిలీవని శంషాబాద్ పోలీసులు అతనికి సమాచారం అందించారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన హర్షిత్, శ్రీ వ్యాస కన్సల్టెన్సీకి చెందిన హర్షి తనను మోసం చేసి, నకిలీ సర్టిఫికెట్ ఇచ్చి, నమ్మకాన్ని ఉల్లంఘించాడని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ఐ ఎం. శ్రీలత దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తున్నారు.

# గేమ్ చేంజర్ నేషనల్ అవార్డు అందుకున్న భీంరెడ్డి

## విశ్వగురు వరల్డ్ రికార్డు 2025లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డికి అరుదైన గౌరవం





**ఖైరతాబాద్ జూలై 26 (నవభూమి ప్రతినిధి)-** హెూటల్ ఎస్ వి ఎం గ్రాండ్ బాచుపల్లి లో విశ్వగురు వరల్డ్ రికార్డు 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి కి గేమ్ చేంజర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. తను చేసిన సేవలుకి ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమంలు నిర్వహించడం ద్వారా రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో సేవలుఅందించడానికి ముందుకు వస్తారు అని తెలియచేశారు.ఈ కార్యక్రమం నిర్వహించిన విశ్వగురు వరల్డ్ రికార్డు సి ఈ ఓ.రాంబాబు కు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ ఎం సి. సభ్యులు పి జ్యోతి , సి సి ఐ సభ్యులు అరుణ , కే శ్రీనివాస్, హరి పాల్గొనారు

# మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగం ఎంసిఆర్‌డి గవర్నింగ్ బాడీ సబ్ కమిటీ సమావేశం

## పాల్గొన్న కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26-** దేశంలోనే అత్యుత్తమ శిక్షణ సంస్థగా ఎం సి ఆర్ డి నీ నిలపాలి.. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుంది స్వయం సమృద్ధి సాధించి, ఆర్థికంగా బ్రోగతి సాధించాలి దేశంలోనే మొట్టమొదట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను పరిపాలనలో పూర్తిస్థాయిలో ఉపయోగించిన రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలి అందుకు తగిన విధంగా శిక్షణ ఇవ్వండి.. ప్రిన్సిపల్ సెక్రెటరీ నుంచి గ్రామస్థాయి అధికారి వరకు శిక్షణ ఇవ్వండి స్వయం సహాయక సంఘాల లీడర్లకు జిల్లాస్థాయిలో, మండల స్థాయిలో రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయండి గత పది సంవత్సరాలు ఎం సి ఆర్ డి పై దృష్టి సారించలేదు ఇకనుంచి ప్రతి ఆరు నెలలకు ఒకసారి సబ్ కమిటీ సమావేశం అవుతుంది.



# ఆకట్టుకున్న సినారె మానవతా కవితా గానం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి నారాయణరెడ్డి మానవతా కవితా గానం కార్యక్రమం రవీంద్ర భారతి సమావేశ మందిరంలో జరిగింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాయకుడు దేవత సుధాకర్ మహాకవి సినారె మానవత్వం వెల్లివిరిసేలా రచించిన పలు పద్యాలు, గజళ్లు, ద్విపదులు, ప్రపంచపదులు, లలిత, జానపద, సినీ, దేశభక్తి గీతాలను హృద్యంగా ఆలపించారు. కవితాగాన లహరికి గురు ప్రసాద్, సతీష్, జయ కుమారాచార్య, లింగా శ్రీనివాస్ అత్యద్భుతంగా వాద్య సహకారాన్ని అందించారు. తొలుత సినారె చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ ఎన్నో ప్రక్రియల్లో రచనలు చేసినా సినారె లోని అంతర్లీన లయ మానవత్వమేనని చెప్పారు. సినారె రాసిన ఎన్నో సినీ గీతాలలో మానవతా సందేశమే ప్రధాన భూమికగా సాగి ఆకట్టుకుందని తెలిపారు.





భిన్న ప్రక్రియలలో మానవతా అంశాలను ఎంపిక చేసుకుని ఆకట్టుకునేలా గానం చేసిన సుధాకర్ ను ఆయన అభినందించారు. సిరిసిల్లకు చెందిన సుధాకర్ అదే ప్రాంతం నుండి విశ్వ మహాకవిగా ఎదిగిన సినారెకు స్వర నీరాజనాన్ని శిష్య భక్తితో అర్పించడం ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని చెప్పారు.

సినారె కుమార్తెలు గంగ, సరస్వతి, ప్రభాకర్ రెడ్డితో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దక్షిణామూర్తి కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్యతో పాటు అనేకమంది ప్రముఖులు, కవులు, గాయకులు పాల్గొన్నారు.

# విజయ్ కార్గిల్ దివాస్ సందర్భంగా18 గ్రెనేడియర్స్ కల్ జాయ్ దాస్‌గుప్తాను కలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26 :** హైదరాబాద్ కార్గిల్ యుద్ధ వీరులలో ఒకరు పాకిస్తాన్ దళాలు ఉపయోగిస్తున్న టోలోలింగ్ హిల్‌ను పట్టుకునే ఓ పి ఎస్ లో పెద్ద ఆనందం దాస్‌గుప్తా భాగం. .పాకిస్తాన్ శత్రు దళాలు నేషనల్ హైవే 1 ఎని పట్టించుకోని కొండ నుండి కాల్పులు జరుపుతున్నప్పుడు, మొత్తం థియేటర్ యొక్క కార్యాచరణ లాజిస్టిక్స్ను బటాలిక్, టర్తుక్ మరియు కార్గిల్ వరకు ప్రభావితం చేస్తాయి - 18 గ్రెనేడియర్స్



టోలోలింగ్ స్వాధీనం చేసుకునే పనిలో ఉన్నారు. 18 గ్రెనేడియర్స్ బహుళ-వైపు దాడులను ప్రారంభించారు టోలోలింగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.వెస్లీ కాలేజీ నుండి ఇంటర్మీడియట్ చదివిన హైదరాబాది అయిన కల్ దాస్‌గుప్తా, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పొందాడు మే 1995 లో నియమించబడ్డాడు రెండు ఆర్మీ కంపెనీలకు నాయకత్వం వహించే పనిలో, అతని ధైర్యసాహసాలకు సేన పతకం లభించింది. బ్రేవ్‌హార్ట్, తన ఆక్టోజెనెరియన్ తల్లితో కలిసి, ముఖ్యమంత్రి రేవంత్‌తో వ్యూహాలు సాయుధ దళాలలో చేరడానికి ఎక్కువ మంది యువతను ప్రోత్సహించగల వ్యూహాలు మరియు మార్గాలపై చర్చించారు. లోక్‌సభ ఎంపి మల్లు రవి కూడా సమావేశం సజీవంగా పాల్గొన్నారు .

# ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

- ఇద్దరు మైనర్లతో సహా ఐదుగురికి రిమాండ్
- చోరీకి గురైన 16 బైక్‌ల స్వాధీనం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 26:** మత్తు పదార్థాలకు బానిసై ద్విచక్ర వాహనాలను దొంగిలించిన ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఏడుగురు ముఠా సభ్యుల్లో ఇద్దరు మైనర్లతో సహా ఐదుగురిని రిమాండుకు తరలించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. మియాపూర్ పోలీస్ స్టేషనులో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మియాపూర్ ఎసిపి సిహెచ్.వై. శ్రీనివాస్ కుమార్ కేసు వివరాలు వెల్లడించారు. మత్తు పదార్థాలకు బానిసలైన షేక్ సోహైల్, షేక్ అహ్మద్, సల్మాన్ ఖాన్, షేక్ అర్మాన్ చావోస్, అల్మాస్ షేక్, సోహైల్ అలీ, కెస్మత్ అలీ ముఠాగా ఏర్పడ్డారు. పీకలదాకా మద్యం, గంజాయి సేవించి రాత్రి వేళల్లో బైకులు దొంగిలించేవారు. సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ



కమీషనరేట్లతో పాటు పలు జిల్లాలలో దొంగతనాలకు పాల్పడి ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్లేవారు. జూన్ 16వ తేదీన పుల్యాల ఉమా శంకర్ కు చెందిన బుల్లెట్ బండి ఎత్తుకెళ్లడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని 16 బైకులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో సోహైల్ అలీ, కెస్మత్ అలీ పరారీలో ఉన్నారు. మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ వినీత్, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, మియాపూర్ ఎసిపి శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో మియాపూర్ పోలీసులు ఈ చోరీ కేసును ఛేదించారు. చోరీ ముఠాను పట్టుకోవడంలో కీలకంగా పనిచేసిన మియాపూర్ ఇన్స్పెక్టర్ పి.శివప్రసాద్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జి.రమేష్ నాయుడు, డిఎస్ఐ బి.నర్సింహ్మా రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు డి.చంద్రశేఖర్, ఎన్.ప్రేమ్ కుమార్, కానిస్టేబుళ్లు ఎ.సుభాష్ చంద్రబోస్, మల్లికార్జున్, ఎన్.పూర్ణచందర్, ఎల్.జగన్ లను పోలీస్ అధికారులు అభినందించారు. వీరికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వెల్లడించారు.

# పదో తరగతి ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లోని ప్రజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి పదవతరగతి పరీక్షలో 589 మార్కులు సాధించిన విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐఓజిటి ఇంటర్నేషనల్ సంస్థ వారి రూ. 25,000/- వేల రూపాయలు చెక్కును కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి చేతుల ద్వారా విద్యార్థికి బహుకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ - ఉప్పల్ ప్రజ్ఞాన్ విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ పదవతరగతి లో అత్యుత్తమ మార్కులు సాధించి తమ పాఠశాలతో పాటు ఉప్పల్ కి మంచి పేరు తీసుకొచ్చారాని కొనియాడారు. విద్యార్థులు చేతన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజ్ఞాన్ యాజమాన్యం నాణ్యమైన విద్యానందిస్తూ ఉత్తమమైన ఫలితాలు సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ సంస్థ ప్రెసిడెంట్ దుబ్బ లక్ష్మారెడ్డి, కోశాధికారి జెట్ట సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గోనె ప్రభాకర్ రెడ్డి, సంస్థ సభ్యులు మేకల రాంచందర్ రెడ్డి, మేకల రంగారెడ్డి, శామీర్పేట ధర్మారెడ్డి, షేర్ నర్సింహా రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌ను కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ జూలై 26: (నవభూమి ప్రతినిధి)** న్యూ డిల్లీలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంస్థాగత వ్యవహారాల బి.ఎల్.సంతోష్ ని కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

# రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్యయాదవ్

**కుత్బుల్లాపూర్ - జూలై 26: (నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ పరిధి బాలాజీ నగర్ లో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శోభయాత్ర లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పట్టణ పరిధి బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ బలరాం ముదిరాజ్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా ఈ రోజు శ్రీ రేణుక అమ్మవారి విగ్రహం రాధాకృష్ణ మందిరం నుండి ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోని పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతోసుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# న్యాయ వాదులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే కేసులు తగ్గుతాయి

- కేసుల పరిష్కారానికి యువ న్యాయవాదుల సహకారం తీసుకోవాలి
- హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అరవింద్ మార్వావిలి, విజయసేనారెడ్డి,







**మేడ్చల్ - జూలై 26: (నవభూమి ప్రతినిధి)** మహిళలపై వేధింపుల కేసులను సామాజిక సమస్యగా చూసి త్వరగా పరిష్కరించాలని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, విజయసేన్ రెడ్డిలు అన్నారు. అత్వేలి కోర్టు ప్రాంగణం నుంచి మేడ్చల్ కోర్టు ప్రాంగణంలోకి తరలించిన 8వ ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, 10వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నూతన భవనాలకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అరవింద్ కుమార్షావిలి, జస్టిస్విజయసేనారెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ భవనాలను రూ. 90 లక్షలతో నిర్మించనున్నారు. ఈసందర్భంగా హైకోర్టున్యాయమూర్తులు మాట్లాడుతూ వేధింపులకు గురైన బాధితులను పలుమార్లు కోర్టులకు తిప్పకుండా వెంటనే కేసులను పరిష్కరించాలని న్యాయవాదులకు సూచించారు. సమాజంలో న్యాయవాద వృత్తి అత్యంత పవిత్రమైందని, దాన్ని సక్రమంగా నిర్వహించి గౌరవప్రదంగా జీవించాలన్నారు. న్యాయవాదులు చిత్తశుద్ధితో పనిచేస్తే కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు తగ్గుతాయని పేర్కొన్నారు. యువ న్యాయవాదులు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చారని, వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ కృషితో భవనాలు మేడ్చల్ప్రాంగణంలోకివచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి ఎస్ ఎన్ శ్రీదేవి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కార్యదర్శి విజయ గోపాలరావు, ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ అప్సర్, కోశాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన రోబోటిక్స్ వైద్య చికిత్స ద్వారా కచ్చితమైన రోగనిర్ధారణ

- జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే వివేక్, మల్లారెడ్డి







**కుత్బుల్లాపూర్ - జూలై 26: (నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటుచేసిన జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అనుభవం గల డాక్టర్ల బృందంచే ఏర్పాటుచేసిన జేడ్ స్పెషాలిటీహాస్పిటల్"యాజమాన్యానికి శుభాకాంక్షలు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, విస్తరిస్తున్న నగరానికనుగుణంగా శివారు ప్రాంతాలలోని ప్రజలకు రోబోటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించి" మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, సువర్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, కృష్ణ సాగర్, ఎండీ. ఖాదర్ షన్ను భాయ్, ఎర్రోళ్ల లక్ష్మణ్, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్ మరియు డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలు రాసుకొనే అవకాశం

**అన్నపురెడ్డిపల్లి జులై 26 నవభూమి:** మండలం లోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఓపెన్ స్కూల్ విధానం ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వుండేది ఆనంద కుమార్ తెలిపారు. 14 సంవత్సరములు నిండిన ఎవరైనా, ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి ప్రవేశం పొందచ్చు, 15 సంవత్సరాల నిండిన వారు ఇంటర్ చదువవచ్చునని తెలిపారు. గతంలో 10 లేదా ఇంటర్ ఫెయిల్ అయిన వారు కూడా సబ్జెక్ట్స్ ను బదలాయించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. దీనికి సంబంధిచిన గోడ పత్రికలు, కరపత్రాలు, సమగ్ర సమాచార సంపుటి లను ఆవిష్కరించారు. వివరాలకు జి శంకర్ మహదేవన్ 8498884725 ఫోన్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునందరెడ్డి, శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబూరావు, బాలు, సుశీల, పద్మ, మోతీలాల్, సి ఆర్ పి లు శిరీష, నాగమణి పాల్గొన్నారు



# సేవా దృక్పథంలో నర్ల సురేష్‌కు గౌరవ డాక్టరేట్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 26 :** సంపాదించిన దానిలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగించాలని, గుర్తించి గౌరవ డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని అల్వాల్ కు చెందిన నర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం తమిళనాడు రాష్ట్రం హోసూర్ లోని ఫార్చున్ హోటల్ లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగిందని. అందులో భాగంగా సామాజికవేత్త సురేష్, సేవాసమితి వ్యవస్థాపకుడు నర్ల సురేష్ కూడా గౌరవ డాక్టరేట్ అందుకున్నట్లు వెల్లడించారు. గత 25 సంవత్సరముల నుండి చేస్తున్న సామాజిక సేవల్ని గుర్తించి గౌరవ డాక్టరేట్ ఎంతో సంతోషాన్ని కలిగించిందని, నిస్వార్థంగా చేసే సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సభ్యులు, డాక్టరేట్ అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ విధానం సరి చేయాలి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 26:** కార్మిక %�డ% ఉపాధి శాఖ మంత్రివర్యులు డా"వివేక్ వెంకటస్వామి అన్న ని.. మాల సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎస్సీ క్లాసిఫికేషన్ లో రోస్టర్ పాయింట్ లో జరుగుతున్న అన్యాయం పట్ల మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. అన్నతో సుదీర్ఘంగా చర్చించి మాలలకు నాయ్యం జరిగేలాగా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది

# ప్రజా సంక్షేమమే తమ ధ్యేయం

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జూలై 26:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్నుమర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు





# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

## ■ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్





**మేడ్చల్ - జూలై 26:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని 6వ 11వ వార్డు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ పథకం కింద వచ్చిన వారి ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అర్హులందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని రానున్న రోజుల్లో రెండవ విడత కింద మళ్లి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి గారు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోత్సవం కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ లో పలు వార్డులో పలువురు నాయకులతో కలిసి భూమి పూజ చేసుకున్నాం అని తెలిపారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు మోనార్టీ అధ్యక్షులు ఫరూక్ , ఎస్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ ,యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి నాయకులు సిరాజ్ , కాయుమ్ , ఖలీం , మునిసిపల్ సేవాలాల్ నాయకులు బాబు కడుపుల రాజు సల్మాన్ రాజు అవుషాపూర్ బాలకృష్ణ సాయి వార్డు ఇంచార్జి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## పీజీ మెడికల్ డెంటల్ అడ్మిషన్లపై

# తక్షణమే చర్యలు తీసుకోవాలి











**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 26:** ముఖ్యమంత్రికి లేఖ రాసింది, వెనుకబడిన తరగతుల (బిసిలు) విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ డెంటల్ అడ్మిషన్లకు సంబంధించిన ముఖ్యమైన అంశంపై తక్షణ చర్య తీసుకోవాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ మాజీ చైర్పర్సన్ జస్టిస్ వి. ఈశ్వరయ్య ఇతరులు తెలంగాణ ప్రభుత్వం, ఆరోగ్య, వైద్య %�డ% కుటుంబ సంక్షేమ సి 1 శాఖ 10.04.2017న జారీ చేసిన %+.ా.వీం.చీశీ%.27లోని నిబంధన 7 కు సవరణ కోరుతూ లేఖ రాయడం జరిగింది. ప్రస్తుత నిబంధన ప్రకారం మెరిటోరియస్ రిజర్వ్ అభ్యర్థి ఎం ఆర్ సిఖాళీ చేసిన సీటును అదే రిజర్వ్ కేటగిరీకి చెందిన మరొక అభ్యర్థితో భర్తీ చేయకపోవడం ద్వారా బీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుందని, ప్రస్తుత నిబంధన బిసి విద్యార్థులకు వ్యతిరేఖముగా ఉందని సుప్రీంకోర్టు తీర్పులను వారు ఉదహరించారు. అటువంటి సీట్లు ఓపెన్ కేటగిరీ అభ్యర్థులకు బదిలీ చేయబడుతున్నాయి, దీనివల్ల వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అవకాశాలు తగ్గుతున్నాయి.

ఈ సమస్యను పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సవరించిన నియమాన్ని అమలు చేసిందని, దీని ద్వారా ఏటా 200 మందికి పైగా బీసీ విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని జస్టిస్ ఈశ్వరయ్య కమిషన్‌కు తెలియజేశారు. అంతేకాకుండా, 2005 నుండి 2013 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ విధానాన్ని అనుసరించింది, పీజీ మెడికల్ అడ్మిషన్లలో న్యాయమైన ప్రాతినిధ్యం ఉండేలా చూసుకుంది.

ముఖ్యమంత్రికి రాసిన లేఖలో, కమిషన్ ప్రస్తుత అడ్మిషన్ నియమాన్ని వివరణాత్మక సమీక్ష మరియు సవరణ చేయవలసిన తక్షణ అవసరాన్ని నొక్కి చెప్పింది. ఎం ఆర్ సి ల నుండి ఉత్పన్నమయ్యే ఖాళీలను అదే రిజర్వ్ కేటగిరీ అభ్యర్థులతో భర్తీ చేయాలని, తద్వారా సామాజిక న్యాయం యొక్క రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని సిఫార్సు చేసింది. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యా ప్రయోజనాలను కాపాడటానికి మరియు ప్రోత్సహించడానికి సకాలంలో తగిన సమగ్ర చర్య తీసుకోవాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ప్రభుత్వాన్ని కోరింది. పి ఎస్ టు చైర్మన్

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 26: (నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పారిశుద్ధ్య కార్మికుల సేవ, శ్రమ వెలకట్టలేనిదని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ, కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కూడా ఎంతో కీలకమని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏ లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఎస్పి రోహిత్

**కొత్తగూడెం జులై 26 నవభూమి ప్రతినిధి:** ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెం 2 పట్టణ పోలీస్ స్టేషన్ ను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.




# ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఇండియా కూటమి ఎంపీలకు కుల సర్వే

**■ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల గణన సర్వే చారిత్రాత్మకమైనది ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాం 50 రోజుల్లో రెండు వేల మంది మానవ వనరులను వినియోగించి సర్వేను పూర్తి చేశాం ఎవరు ప్రశ్నించలేని రీతిలో పకడ్బందీగా సర్వే నిర్వహించాము తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కుల గణన సర్వే పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. మేం కేవలం కుల సర్వే మాత్రమే చేయలేదు. సో షో ఎకనామిక్ ఎంప్లాయిమెంట్ పొలిటికల్ మరియు కాస్ట్ సర్వే నిర్వహించినట్టు తెలిపారు. ఫిబ్రవరి 4 - 2024న సర్వే నిర్వహించాలని క్యాబినెట్లో తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్టు తెలిపారు. 16 ఫిబ్రవరి 2024న సమగ్ర ఇంటింటి సర్వే కు సంబంధించిన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేశాం అన్నారు. తదుపరి ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది, ఆ శాఖ చూస్తున్న నేను మొదట ఈ సర్వే ఏవిధంగా చేయాలి అని కొంత ఆందోళన చెందామని తెలిపారు. సమగ్ర కుల గణన సర్వే ఒక జాతీయ అంశం ఏ చిన్న పొరపాటు జరిగిన పెద్ద సమస్యకు దారితీస్తుందని ముందస్తుగా రాహుల్ గాంధీ గారు చెప్పడంతో ప్రతి అడుగు చాలా జాగ్రత్తగా వేసామని డిప్యూటీ సీఎం వివరించారు. యూపీఏ ప్రభుత్వంలో సెన్సెస్ శాఖను చూసిన జయరాం రమేష్ మొదలుకొని ఇతర రాష్ట్రాల్లో జరిగిన సర్వే అనుభవాలు, ఈ రంగంలో దేశవ్యాప్తంగా పని చేసిన మేధావుల తో విస్తృతంగా సంప్రదింపులు జరిగినట్టు తెలిపారు. కుల గణనలో భాగస్వాముల తో జిల్లా రాష్ట్ర స్థాయిలో సమావేశాలు నిర్వహించి సర్వేలో చేపట్టాల్సిన అంశాలను వారి అభిప్రాయాలను తెలుసుకున్నట్లు వివరించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సమావేశానికి మా నేత రాహుల్ గాంధీ స్వయంగా హాజరై భాగస్వాముల అభిప్రాయాలను విన్నారని వివరించారు.

మొదట ఇంటింటి సర్వే షెడ్యూల్ను ఖరారు చేసి, ప్రతి 150 ఇళ్లకు ఒక ఎనిమరేటర్ను, ప్రతి పది బ్లాకులకు ఒక సూపర్వైజర్ ను, ప్రతి మండలానికి ఒక అధికారి, జిల్లాకు ఒక అధికారి ప్రత్యేకంగా సర్వే కోసం నియమించినట్టు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నిరంతరం పనిచేసినట్టు తెలిపారు. సర్వే సులభంగా సమగ్రంగా రావడం కోసం ప్రతి 150 ఇళ్లకు ఒక ఇన్వర్టర్ ను నియమించాం, సర్వే తీవ్రత గురించి తెలియాలంటే ఇందులో ప్రభుత్వ ఉపాధ్యాయులను భాగస్వాములుగా చేయాలని నిర్ణయించాం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహా మేరకు ఉపాధ్యాయ సంఘాలను ఆహ్వానించి రాష్ట్ర ప్రభుత్వం ఒక నోబుల్ కాజ్ తో చేపట్టిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని స్వయంగా తాను కోరినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించి ఆ తర్వాత రోజుకు 10 ఇళ్ల చొప్పున ఉపాధ్యాయులు సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో విడుదల చేసామని తెలిపారు. మొత్తం 94 లక్షల మంది ఎన్ని మిరేటర్లు, పదివేల మంది సూపర్వైజర్లు, 70 వేల మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మొత్తంగా 2 లక్షల మంది మానవ వనరులను ఈ సర్వేకు వినియోగించామని, మొత్తం 50 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసినట్టు డిప్యూటీ సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వే కార్యక్రమం పై నిరంతరం పర్యవేక్షించారని, డిప్యూటీ సీఎం గా ప్రణాళిక శాఖ మంత్రిగా తాను ప్రతిరోజు సమీక్షిస్తూ జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా ఉన్నప్పటికీ అక్కడ నుంచే ఉదయం ఏడు గంటలకే జిల్లా కలెక్టర్లతో సర్వే కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించినట్లు తెలిపారు. చీఫ్ సెక్రటరీ ప్రతిరోజు కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని వివరించారు.

సాధారణంగా ఎనీమరేటర్లు సర్వే చేసి వివరాలు ఇచ్చి వెళ్తుంటారు, కానీ మేము మాత్రం ఎనిమరేటర్లు దగ్గర ఉండి డాటా ఎంట్రీ ఆపరేటర్లు ద్వారా కంప్యూటర్లో నమోదు చేయించాలని స్పష్టంగా ఆదేశాలు జారీచేసి అమలు చేశామని తెలిపారు. ఇలా చేయడం మూలంగా తప్పులు దొర్లే అవకాశం లేకుండా పోయిందని వివరించారు.

ఎన్నికల అధికారులు జాగ్రత్తలు తీసుకున్నట్లుగా డాటా మొత్తాన్ని ప్రతి మండల కేంద్రంలో భద్రపరిచినట్టు వివరించారు. ఇది అవాస్తవ సర్వే అని రాష్ట్రంలోని విపక్షాలు ప్రశ్నిస్తే ఇంటి యజమానులు స్వయంగా సంతకం చేసి ఇచ్చిన సర్వే దరఖాస్తు ఫారాన్ని ప్రదర్శించి వారి విమర్శలను తిప్పికొట్టినట్టు తెలిపారు. సంక్షేమ పథకాలు నిలిపివేయడం, కోతలు పెట్టడం కోసమే సర్వే నిర్వహిస్తున్నారని విపక్షాలు మరికొందరు ప్రచారం చేయగా ప్రతిరోజు మంత్రుల ద్వారా మీడియా సమావేశాలు నిర్వహించి పథకాల్లో కోత ఉండదు, మరికొన్ని పెరిగే అవకాశం ఉంటుందని స్పష్టం చేయడంతో ప్రజల్లో అవగాహన పెరిగి సర్వే కార్యక్రమం వేగవంతమైందని వివరించారు.

సర్వేను నిలుపుదల చేయడం కోసం కొంతమంది కోర్టుకు వెళ్ళగా మేము కోర్టుకు పూర్తి వివరాలు సమర్పించాం, మా సర్వే ప్రక్రియ గొప్పగా ఉంది, అందులో నో కాస్ట్ అనే కాలం చేర్చమని కోర్టు సలహా ఇచ్చింది, అయితే అప్పటికే నో కాస్ట్ అనే సమాచారాన్ని సైతం సేకరిస్తున్న విషయాన్ని కోర్టుకు నివేదించామని డిప్యూటీ సీఎం తెలిపారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా, ఎట్టి పరిస్థితుల్లో సర్వే ఆగిపోకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన క్యాబినెట్ సబ్ కమిటీకి సర్వే రిపోర్ట్ సమర్పించగా వారు సంతృప్తి చెంది క్యాబినెట్ కు సిఫారసు చేశారని వివరించారు. 2004 ఫిబ్రవరిలో మొదలుపెట్టిన సర్వే కార్యక్రమాన్ని 2005 ఫిబ్రవరి వరకు సరిగ్గా ఏడాది కాలంలో సర్వే పూర్తి చేసినట్టు తెలిపారు. సర్వే వివరాలను అసెంబ్లీలో చర్చకు చర్చకు పెట్టి ఆముదానికి కేంద్రానికి పంపినట్లు తెలిపారు.

ఈ సర్వే అంతా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగింది అనే అపవాదు రాకుండా ఉండేందుకు ప్రసిద్ధులైన వ్యక్తులతో విశ్లేషణ చేయించాలని ప్రియతమ నేత రాహుల్ గాంధీ, ఎసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచన మేరకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలు ప్రముఖ ఆర్థికవేత్తలు, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిగాడించిన మేధావులను సభ్యులుగా చేర్చి సర్వే వివరాలను వారికి సమర్పించినట్టు తెలిపారు. సర్వే వివరాలను విశ్లేషణ చేసిన స్వతంత్ర మేధావుల కమిటీ సర్వే కార్యక్రమం గొప్పగా ఉందని అభినందించినట్టు డిప్యూటీ సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు.

తెలంగాణ రాష్ట్రంలో ఓబీసీల సంఖ్య 56 శాతం గా నిర్ధారించాం, ఓబీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని క్యాబినెట్లో తీర్మానించి అసెంబ్లీలో ప్రవేశపెట్టి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఓబీసీలకు 42% రిజర్వేషన్ కేవలం రాజకీయాల్లోనే కాకుండా విద్యా ఉద్యోగాల్లోనూ కల్పించాలని ఆ తీర్మానంలో ప్రవేశపెట్టినట్టు వివరించారు. మా సర్వే సమాచారాన్ని ఎవరు ప్రశ్నించలేని స్థాయిలో రూపొందించామని డిప్యూటీ సీఎం భీమా వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియాకుటంలోని ఎంపీలు ఇటు లోక్సభ అటు రాజ్యసభలో ఓబీసీల రిజర్వేషన్ అంశాన్ని లేవనెత్తి సామాజిక న్యాయం సిద్ధాంతానికి మద్దతుగా నిలవాలని డిప్యూటీ సీఎం ఎంపీలను కోరారు.

# భారతదేశం హైదరాబాద్ వద్ద 'ఓపెన్ హియరింగ్, క్యాంప్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** భారతదేశం హైదరాబాద్ వద్ద 'ఓపెన్ హియరింగ్, క్యాంప్ సిట్టింగ్' 28 - 29 జూలై, 2025, శిబిరం సిట్టింగ్ సమయంలో, తెలంగాణ యొక్క 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను ఎన్‌హెచ్ఆర్సి వింటుంది న్యాయం వేగవంతం చేయడానికి విచారణ సమయంలో రాష్ట్ర అధికారులు ఫిర్యాదుదారులు హాజరుకావాలి మానవ హక్కులపై వారి సున్నితత్వం కోసం రాష్ట్ర సీనియర్ అధికారులతో సంభాషించడానికి కమిషన్ మీడియా బ్రీఫింగ్ తరువాత మానవ హక్కుల సమస్యలను చర్చించడానికి పౌర సమాజం, ఎన్జిఓలు మరియు మానవ హక్కుల రక్షకులను కలవడానికి కూడా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సి), భారతదేశం హైదరాబాద్‌లో రెండు రోజుల 'ఓపెన్ హియరింగ్ అండ్ క్యాంప్ సిట్టింగ్' నిర్వహిస్తోంది, బాధితులకు న్యాయం వేగవంతం చేయడానికి 2025 జూలై 28-29 న తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను వినడానికి. చైర్‌పర్సన్, జస్టిస్ శ్రీ విరామసుబ్రమణియన్, సభ్యులు, జస్టిస్ (డాక్టర్) బిడియాట్ రంజన్ సారంగి మరియు శ్రీమతి. విజయ భరత సయాని ఫిర్యాదుదారులు మరియు సంబంధిత రాష్ట్ర అధికారుల సమక్షంలో ఈ కేసులను వింటారు, జూబ్లీ హిల్స్, హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్, జూలై 28, 2025 న ఉదయం 10.00 నుండి. ఎన్‌హెచ్ఆర్సి, ఇండియా సెక్రటరీ జనరల్, శ్రీ భారత్ లాల్‌బీ డైరెక్టర్ జనరల్ (ఇన్వెస్టిగేషన్), శ్రీ ఆర్ పి మీనా, రిజిస్ట్రార్ (లా), శ్రీ జోగిందర్ సింగ్ మరియు ఇతర సీనియర్ అధికారులు హాజరవుతారు. విచారణ సమయంలో చేపట్టాల్సిన కేసులలో పోలీసు సిబ్బంది అధికారాన్ని దుర్వినియోగం చేయడం, ప్రభుత్వంలోని వివిధ సాంఘిక సంక్షేమ పథకాలలో ప్రయోజనాలను తిరస్కరించడం, జైళ్ళలో అవకతవకలు, షెడ్యూల్ చేసిన కులాలకు చెందిన ప్రజల మానవ హక్కులను పరిరక్షించడంలో నిర్లక్ష్యం మర?

## ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పూర్వ జిల్లాలు, సీనియర్ అధికారుల ప్రత్యేక అధికారులతో సమావేశం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** సెక్రటేరియట్లో రుతుపవనాలు, యూరియా సరఫరా రేషన్ కార్డుల పంపిణీ మొదలైన వాటికి సంబంధించిన సమస్యలను సమీక్షించారు. ఈ సమావేశం ఇటీవల గౌరవనీయ ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో సమావేశం. వీడియో సమావేశంలో ప్రభుత్వ కార్యక్రమాల అమలును పర్యవేక్షించడానికి జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా ప్రత్యేక అధికారులుగా నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి సీనియర్ అధికారుల ఆదేశాల ప్రకారం ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డారు మరియు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవడానికి వెంటనే జిల్లాలను సందర్శించాలని కోరారు. పరిపాలన అప్రమత్తంగా ఉందని మరియు పరిస్థితికి ప్రతిస్పందిస్తుందని సందేశాన్ని పంపడానికి ఫీల్డ్‌లో దృశ్యమానతను నిర్ధారించాల్సిన అవసరాన్ని %జూ% నొక్కి చెప్పింది. రుతుపవనాల సంసిద్ధత, యూరియా లభ్యత మరియు రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి జిల్లాలో సంసిద్ధతను పర్యవేక్షించాలని ప్రత్యేక అధికారులకు చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రభుత్వ సంస్థల తనిఖీ కూడా చేయాలి. స్పెషల్ చీఫ్ సెక్రటరీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అరవింద్ కుమార్ ఈ సమావేశానికి వర్షపాతం పరిస్థితి గురించి సమాచారం ఇచ్చారు, రాబోయే రెండు రోజుల సూచనతో సహా. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన శక్తి ఏ సమయంలోనైనా రెస్క్యూ కార్యకలాపాల్లో పాల్గొనడానికి పురుషులు మరియు సామగ్రిని కలిగి ఉందని ఆయన అన్నారు. 2000 ఆపాద మితాస్ రాష్ట్రంలో శిక్షణ పొందారు మరియు అత్యవసర పరిస్థితుల్లో అవి మొదటి స్థాయి జోక్య బిందువుగా పనిచేయడానికి అందుబాటులో ఉన్నాయ?

## సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో ఘోర తప్పిదం: పోలీసుల కేసు నమోదు

**సికింద్రాబాద్: నవభూమి ప్రతినిధి జూలై 26:** సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో పోలీసులు శనివారం జులై 24 తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో పోలీసులను ఆశ్రయించారు దంపతులు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు.

అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో తనిఖీలు చేస్తున్నారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ 28, 29లలో

# హైదరాబాద్‌లో 'ప్రత్యేక బహిరంగ విచారణ'

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** చేపట్టనున్న జాతీయ మానవ హక్కుల కమిషన్, తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించనున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర అధికారులు, ఫిర్యాదుదారులు సమక్షంలో వేగంగా న్యాయాన్ని అందించేందుకు విచారణ మానవ హక్కులపై అవగాహన కోసం రాష్ట్రంలోని సీనియర్ అధికారులతో సమావేశం కానున్న కమిషన్ మానవ హక్కులకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల కార్యకర్తలు, ప్రతినిధులతో కూడా భేటీ కానున్న కమిషన్ అనంతరం మీడియా సమావేశాన్ని నిర్వహించనున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) 2025 జూలై 28, 29 తేదీల్లో తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించేందుకు హైదరాబాద్‌లో రెండు రోజులు పాటు ప్రత్యేక బహిరంగ విచారణ (ఓపెన్ హియరింగ్ అండ్ క్యాంప్ సెట్టింగ్) చేపట్టనుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్.. సభ్యులు జస్టిస్ (డాక్టర్) విద్యుత్ రంజన్ సారంగి, శ్రీమతి విజయ భారతి సయాని ఉదయం 10 గంటల నుంచి జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల కేంద్రంలో (ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ) ఫిర్యాదుదారులు, సంబంధిత రాష్ట్ర అధికారుల సమక్షంలో కేసులను విచారించనున్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రధాన కార్యదర్శి భరత్ లాల్, డైరెక్టర్ జనరల్(దర్యాప్తు) ఆర్ పి మీనా, రిజిస్ట్రార్ (లా), జోగిందర్ సింగ్, ఇతర సీనియర్ అధికారులు దీనికి హాజరుకానున్నారు. విచారణ సందర్భంగా చేపట్టనున్న కేసుల్లో పోలీసుల అధికార దుర్వినియోగం, ప్రభుత్వం ఇచ్చే వివిధ సామాజిక సంక్షేమ పథకాల కింద ప్రయోజనాలను తిరస్కరించడం, జైళ్లలో అక్రమాలు.. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన మానవ హక్కులను పరిరక్షించడంలో నిర్లక్ష్యం.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల హక్కులు.. ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, అక్రమ రవాణా వంటివి ఉన్నాయి. జూలై 29న రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సమావేశం కానుంది. మానవ హక్కులకు సంబంధించిన వివిధ సమస్యలు, మానవ హక్కుల ఉల్లంఘన బాధితులకు త్వరితంగా న్యాయం అందించానికి ఉన్న ప్రాముఖ్యతపై వారికి అవగాహన కల్పించనుంది. సమాజంలోని వివిధ వర్గాల సంక్షేమం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఇచ్చిన వివిధ సలహాలపై రాష్ట్ర ప్రభుత్వం, దాని అనుబంధ సంస్థలు తీసుకున్న క్రియాశీల చర్యలను కూడా కమిషన్ సమీక్షించనుంది. మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్రంలోని మానవ హక్కుల సమస్యల గురించి తెలుసుకునేందుకు పౌర సమాజ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షక (హెచ్‌ఆర్‌డీ) ప్రతినిధులతో భేటీ కానుంది.

ఈ ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమం ఫలితాలు, ఎన్?హెచ్‌ఆర్‌సీ తీసుకున్న చర్యలను విస్తృత స్థాయిలో తెలియజేసేందుకు మధ్యాహ్నం 3.30 గంటలకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన బాధితులకు అక్కడికక్కడే త్వరిత న్యాయం అందించేందుకు 2007 నుంచి ఎన్‌హెచ్‌ఆర్‌సీ వివిధ రాష్ట్రాల్లో ఎప్పటికప్పుడు ఇలాంటి ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గత వారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చింది. గతంలో ఉత్తరప్రదేశ్, బీహార్, కర్ణాటక, గుజరాత్, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, మణిపూర్, మధ్యప్రదేశ్, పంజాబ్, కేరళ, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, అండమాన్-నికోబార్, నాగాలాండ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్రలలో ఈ కార్యక్రమాలను నిర్వహించింది.

# భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** దేశ ప్రజలందరూ గర్వించదగ్గ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ భారతరత్న అని,ప్రజల చిరకాల వాంఛ అయిన స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అంబేద్కర్ అందరివాడు అని,ఆయన ఒక కులానికో,వర్గానికో పరిమితం కాదని,మహా నాయకుడని కొనియాడారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీ రవిచంద్ర మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ,శంకర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ తదితరులతో కలిసి శనివారం ఆవిష్కరించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,పూలుజల్లి, కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,మా స్వగ్రామం ఇనుగుర్తిలో నెలకొల్పిన మహనీయులు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని గత నెల 3వతేదీన,ఇప్పుడిక్కడ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించే భాగ్యం కలుగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడైన అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా గొప్పగా అభివృద్ధి చేశారన్నారు.రాష్ట్ర పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించి, దానికి భారతరత్న అంబేద్కర్ పేరు పెట్టారని, పార్లమెంట్ నూతన భవనానికి కూడా అదే నామకరణం చేయాలని కేసీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున సచివాలయానికి సమీపాన 125 అడుగుల విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పి అంబేద్కర్ పట్ల తనకున్న గౌరవభావాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పేరిట 20లక్షల చొప్పున ఉచితంగా అందజేసి ఎస్సీ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు.అంబేద్కర్, కేసీఆర్ ల కీర్తి ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంత కాలం ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి ఉంటాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రైతుబంధు, ఎస్సీల అభ్యున్నతికి దళితబంధు పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధును 12లక్షలకు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీనిచ్చి, అధికారంలోకి వచ్చాక పూర్తిగా రద్దు చేసిందన్నారు.అలవికాని 432 వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని,వాటిలో ఇప్పుడు ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని ఎంపీ రవిచంద్ర అన్నారు.కామారెడ్డి జిల్లా లింగంపేటలో దళితుడైన బీఆర్ఎస్ నాయకుడు సాయిలును పోలీసులు కొడితే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారింట్లో భోజనం చేసి కొండంత ధైర్యాన్నిచ్చారన్నారు.అధికారం అనేది శాశ్వతం కాదని, మూడేళ్లలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని స్పష్టం చేస్తూ..ఈ సత్యాన్ని కాంగ్రెస్ నాయకులు, అధికారులు,పోలీసులు గ్రహించి మసులుకోవడం మంచిదని ఎంపీ వద్దిరాజు హెచ్చరించారు.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు మహిళలు బొట్టు పెట్టి మంగళహారతులతో స్వాగతం పలికారు, గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రవిచంద్ర, డాక్టర్ రాజయ్య,శంకర్ నాయక్, హరిప్రియ, రాజేందర్, మహబూబాబాద్ జిల్లా మాజీ జేడ్పీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు,విగ్రహదాత గోపీ, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు తాతా గణేష్ తదితరులు చేయిచేయి కలిపి ప్రజలకు అభివాదం చేశారు."జై తెలంగాణ జైజై తెలంగాణ","జై భీమ్ జైజై భీమ్","సాధిద్దాం సాధిద్దాం అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అనే నినాదాలు హోరెత్తాయి.



## గ్లోబల్ విలేజ్, గ్లోబల్ పీస్ సమ్మిట్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 26:** వాతావరణ మార్పులపై చైతన్యం, శాంతియుత ప్రపంచం కోసం సమిష్టి సంకల్పం ? వేదిక: పల్లవి స్కూల్, బచ్చుపల్లి, హైదరాబాద్ నేడు ప్రపంచం మొత్తం శాంతియుత సమాజంగా రూపాంతరం చెందాలన్న లక్ష్యంతో, వాతావరణ పరిరక్షణ పట్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చైతన్యం పెంచేందుకు, గ్లోబల్ విలేజ్ గ్లోబల్ పీస్ సమ్మిట్ నేడు హైదరాబాద్ బచ్చుపల్లి





















# నిజాంపేట్‌లో అధ్వాన్నంగా మారిన రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి: బిక్షపతి యాదవ్ డిమాండ్

- అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రోడ్డుపైన మొక్కలు నాటి నిరసన తెలియజేసిన బీజేపీ నాయకులు
- ఎన్నికల ముందు రేడియల్ రోడ్డు నిర్మాణం చేస్తానన్న ఎమ్మెల్యే వివేక్ హామీ ఏమైంది?







**కుత్బుల్లాపూర్ – జూలై 26:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ప్రజల కనీస మౌలిక వసతుల కల్పనలో విఫలమైన నిజాంపేట మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నిజాంపేటలోని అంబేద్కర్ స్టాచ్ వద్దగల రోడ్డుపైన గుంతలలో మొక్కలునాటినిరసనతెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట లో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగడంలేదని నిజాంపేటలోని వైకుంఠధామం నుండి అసలే ఇరుకైన రోడ్డు అందులో రోడ్లమీదనే వ్యాపారం చేస్తున్న వాళ్లే కాకుండా హెచ్డిఎఫ్సి బ్యాంకు ముందు నుండి అంబేద్కర్ స్టాచ్ వరకు రోడ్లు మరమ్మత్తు చేయకపోవడం ద్వారా తరచు వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతూ హాస్పిటల్పాలవుతున్నారని అంతర్యం గుంతల రోడ్ల వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని అనేకమార్లు అధికారులకు వినతిపత్రం సమర్పించినప్పటికీ దున్నపోతు పైన వాన కురిసినట్టుగా అధికారులలో చలనం లేకపోవడం ద్వారా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని భారీ మెజార్టీతో గెలుపొందానని చెప్పుకుంటున్న ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ ఎలక్షన్స్ సమయంలో నిజాంపేట ఎక్స్ రోడ్ నుండి బాచుపల్లి వరకు రేడియల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కాడని ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రేడియల్ రోడ్డును నిర్మాణం సాధ్య సాధ్యాలను పరిశీలించి రేడియల్ రోడ్ పైన ఒకడిని నిర్ణయం తీసుకోవాలని ,కనీసం ఫ్లైఓవర్ నిర్మాణమైన వెంటనే చేపట్టి ప్రజలు వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాలని ,ప్రాపర్టీ టాక్స్ వస్తువుల పైన చూపిస్తున్న శ్రద్ధ రోడ్ల మరమ్మతుల పైన డ్రైనేజీ నిర్మాణాల పైన దోమల సమస్య పైన కార్పొరేషన్ అధికారులు చూపెట్టడం లేదని వందల కోట్ల రూపాయలు వసూలు అవుతున్న ప్రాపర్టీ టాక్స్ డబ్బులు ఏమవుతాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు అలాగే నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అంటేనే కబ్జాల కార్పొరేషన్, అవినీతికి అడ్డాగా మారిందని ఇక్కడ ఉన్న అధికారులు ప్రజా సంక్షేమ కోసం కాకుండా కమిషన్ల కోసం పనిచేస్తున్నారని ఇప్పటికైనా సిఎం దీనిని గుర్తించి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు ఐఏఎస్ ఆఫీసర్ ను కమిషనర్ గా నియమించాలని రాబోయే 10 రోజులలో రోడ్లను వెంటనే రిపేరు చేయనట్లయితే ప్రజల సహకారంతో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రోడ్డును మరమ్మతు చేయడమే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ను ముట్టడిస్తామని ఇప్పటికైనా ఇక్కడ ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు మేల్కొని పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మౌలిక వసతుల కల్పన పైన దృష్టి పెట్టాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మూర్తి రాష్ట్రా అధికార ప్రతినిధి దాసి నాగరాజు బాచుపల్లి ప్రగతి నగర్ అధ్యక్షులు ప్రసాద్ రాజు నరేంద్ర చౌదరి, వెంకటేష్ ముదిరాజ్, సెక్రెటరీ కౌశిక్ నాయుడు, సతీష్ కృష్ణ, పాండు, విష్ణు దత్తు, కుంకి రాము ,సురేష్, రాజేష్ ముదిరాజ్ ,భూపాల్, ఈశ్వరరావు, వేణు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వయం సహాయక సంఘాలు ఎస్‌జి మహిళా సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన

**కుత్బుల్లాపూర్ – జూలై 26:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఉదయం 10.30 గం లకు కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ఆధ్వరంలో స్వయం సహాయక సంఘాల ఎస్ జి మహిళ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను మునిసిపల్ కమ్యూనిటీ హాల్ పా%శీ%గణంలో ప్రదర్శించడం జరిగింది. ఎస్జ మహిళ సభ్యులకు మరియు మునిసిపల్ సిబ్బంది అందరికి ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగరం లోని ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్స్ శ్రీకర హాస్పిటల్ నుండి డాక్టర్. శ్రీధర్ యురోలాజీ యురో, డాక్టర్ శరత్ జనరల్ ఫిజిషన్, డాక్టర్. సందీప్ రాజ్ న్యూరోలాజి , డాక్టర్ సురేష్ కృష్ణ సాయి, డిఎంఓ సిస్టర్ డాక్టర్లు హాజరు కావడం జగిగింది అలాగే విజేత హాస్పిటల్ నుండి డాక్టర్ పియదర్షిక గైనకాలాజిస్ట్, సురక్ష హాస్పిటల్ నుండి డాక్టర్. సౌమ్య, డాక్టర్. పూజిత, డాక్టర్ గౌతమ్యూరోలాజి ,దీప్తి హాజరు కావడం జగిగింది.ఆ తరువాత డాక్టర్ల బృందం ఎస్ హెచ్ జీమహిళ సభ్యులు ప్రదర్శించిన వస్తువులను చూసి వారి ప్రతిభను అభినందిస్తూ వారి ఉత్పతులను కొనుగోలు చేసి పోత్సహించారు. ఈ కార్యక్రమ%శీ%లో డిఇ తిరుపతి , ఆర్ రాజు సానిటరీ ఇన్స్పెక్టర్ బి జానీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాఘవాచారి , వార్డ్ అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.







